ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -81 పేజీలు - 08 వెల - 06/- గురువారం 3 జులై 2025

# విధ్వంసం నుంచి వికాసంవైపు..!

## ఏడాది కాలంగా ఇదే మా పాలసీ: సీఎం చంద్రబాబు



కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన

దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ

ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు

స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం

అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు

విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని వెల్లడి

**కుప్పం జులై 2( రిపబ్లిక్ న్యూస్) :** తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు. "అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. మిగతాది 2లో...



## వైద్య విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు ..!

### ప్రభుత్వానికి జగన్ హెచ్చరిక

పోలీసులతో దాడులు చేయించడం దారుణమని ఆగ్రహం

పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్లు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆరోపణ

ప్రైవేట్ కాలేజీలకు లబ్ధి చేకూర్చేందుకే ప్రభుత్వ కుట్ర అని వివరణ

తాము తెచ్చిన మెడికల్ కాలేజీలను టీడీపీ అడ్డుకుంటోందని విమర్శ



2లో

## ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి..

రైతులకు అండగా నిలుస్తాం: పవన్ కల్యాణ్

లక్ష వ్యవసాయ కుంటలను రైతులకు అందుబాటులోకి తెచ్చామన్న పవన్

రైతుల సహకారంతోనే ఇది సాధ్యమయిందని ప్రశంస

కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని వ్యాఖ్య



2లో

## జైలు నుంచి విడుదలైన వల్లభనేని వంశీ...

ఇళ్ల పట్టాల కేసుకు సంబంధించి బెయిల్ మంజూరు చేసిన నూజివీడు కోర్టు

ఫిబ్రవరి 16న అరెస్ట్ అయిన నాటి నుంచి 140 రోజులుగా జైల్లో ఉన్న వంశీ



2లో

## కార్పోరేట్ ఆస్పత్రులతో పోటిగా ప్రభుత్వాసుపత్రులు

హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

బంజరాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం

నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్



2లో

## ఏపీ కేడర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా!

- సర్వీస్ ఉండగానే ఐపీఎస్‌కు గుడ్ బై
- డీజీపీకి రాజీనామా లేఖ
- వ్యక్తిగత కారణాల వల్లే రాజీనామా



2లో

## హజ్ యాత్ర సంపూర్ణ విజయవంతం

యాత్ర ముగించుకొని స్వస్థలాలకు చేరిన 1618 యాత్రికులు -ప్రత్యేక ఏర్పాట్లు చేసి పర్యవేక్షించిన కూటమి ప్రభుత్వం

హజ్-2026 కు దరఖాస్తు చేసుకోండి - రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



2లో

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

☛అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం☛క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే☛ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు☛ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం☛కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన



**హైదరాబాద్, జులై 2( రిపబ్లిక్ న్యూస్) :** పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మిగతాది 2లో...

## కర్నూలు జిల్లా ఉపాధ్యాయురాలు కల్యాణికి అరుదైన గౌరవం

ఆమె కృషిని ప్రశంసించిన మంత్రి లోకేశ్

నివాసానికి ఆహ్వానించి సన్మానం

ప్రభుత్వ విద్య బలోపేతం బాధ్యత టీచర్లదేనని వ్యాఖ్య



**అమరావతి, జులై 2( రిపబ్లిక్ న్యూస్) :** ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే పవిత్ర బాధ్యత టీచర్లపైనే ఉందని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేశ్ చెప్పారు. మొదటి ఏడాదిలో సంస్కరణలు పూర్తిచేశామని, అభ్యసన ఫలితాలు సాధించడమే ఇక ఏకైక లక్ష్యమన్నారు. మిగతాది 2లో...

# కార్పోరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు

**హైదరాబాద్, జులై 2( రిపబ్లిక్ న్యూస్) ::** వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడు తూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణ మన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మాని యా ఆసుపత్రిని నిర్మించబోతు న్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు.నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

**(మొదటి పేజి తరువాయి)**మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరా వాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నా రు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివే స్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపా రు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

# సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా!

**అమరావతి జులై 2( రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ తన సర్వీసుకు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రెండు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో అందించిన సేవలకు ఆయన ముగింపు పలికారు. ఇది పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని, ఎలాంటి ఒత్తిళ్లు లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. చాలాకాలంగా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నానని సిద్ధార్థ్ కౌశల్ తన ప్రకటనలో తెలిపారు. తన భవిష్యత్ జీవిత లక్ష్యాలకు, కుటుంబ సభ్యుల ఆకాంక్షలకు అనుగుణంగానే సర్వీసు నుంచి వైదొలగుతున్నట్లు వివరించారు. కొన్ని మీడియా మాధ్యమాల్లో వస్తున్నట్లుగా వేధింపులు లేదా బాహ్య ఒత్తిళ్ల కారణంగా తాను రాజీనామా చేశానన్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "ఈ వార్తలు పూర్తిగా నిరాధారమైనవి, తప్పుదారి పట్టించేవి. నా నిర్ణయం పూర్తిగా స్వతంత్రమైనది, వ్యక్తిగతమైనది, స్వచ్ఛందమైనది" అని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేయడం ఒక గౌరవంగా భావిస్తున్నానని కౌశల్ పేర్కొన్నారు. "ఐపీఎస్ అధికారిగా పనిచేయడం నా జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన, విలువైన ప్రయాణం. నేను ఈ రాష్ట్రాన్ని ఎప్పుడూ నా సొంతిల్లుగానే భావించాను. ఇక్కడి ప్రజలు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానంలో ఉంటారు" అని ఆయన అన్నారు. తన వృత్తి జీవితంలో తనకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, సీనియర్ అధికారులకు, సహోద్యోగులకు, సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మీ మద్దతు, విశ్వాసమే నన్ను ఒక అధికారిగా, వ్యక్తిగా తీర్చిదిద్దాయి" అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ కొత్త మార్గాల్లో సమాజానికి సేవ చేస్తానని సిద్ధార్థ్ కౌశల్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2012 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన సిద్ధార్థ్ కౌశల్, గతంలో కృష్ణా, ప్రకాశం, వైఎస్సార్ కడప జిల్లాల ఎస్పీగా, రాష్ట్ర లా అండ్ ఆర్డర్ ఐజీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన తన అధికారిక ప్రకటనలో భవిష్యత్ ప్రణాళికల గురించి ఏమీ ప్రస్తావించనప్పటికీ, ఢిల్లీ కేంద్రంగా ఒక కార్పొరేట్ సంస్థలో చేరవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు.

# కర్నూలు జిల్లా ఉపాధ్యాయురాలు కల్యాణికి అరుదైన గౌరవం

**(మొదటి పేజి తరువాయి)**
ప్రాథమిక విద్యలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న కర్నూలు జిల్లా పత్తికొండ మండలం జేఎం తండాలోని ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.కల్యాణిని బుధవారం ఉండవల్లిలోని నివాసంలో ఆయన సన్మానించారు. వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తున్న ఆమెను మంత్రి స్వయంగా తన నివాసానికి ఆహ్వానించారు. పట్టుదలతో పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. 'షైనింగ్ టీచర్' పేరుతో అభినందించారు. ఆమె నుంచి పలు సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 9,600 ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచర్‌ను కేటాయించామని చెప్పారు. విద్యార్థులకు హోంవర్క్ ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన టీచర్లున్నారని, ప్రైవేటు కంటే నాణ్యమైన విద్య లభిస్తోందని, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ప్రభు త్వం చర్యలు తీసుకుంటోందని, వాటి బలోపేతానికి సీరియస్‌గా పనిచేస్తోందని చెప్పారు.

# హజ్ యాత్ర సంపూర్ణ విజయవంతం

**యాత్ర ముగించుకొని స్వస్థలాలకు చేరిన 1618 యాత్రికులు -ప్రత్యేక ఏర్పాట్లు చేసి పర్యవేక్షించిన కూటమి ప్రభుత్వం**

**హజ్-2026 కు దరఖాస్తు చేసుకోండి -రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి జులై 2( రిపబ్లిక్ న్యూస్) :**
పవిత్ర హజ్ కు వెళ్లిన 1618 మంది ఆంధ్రప్రదేశ్ యాత్రికులు క్షేమంగా యాత్ర ముగించుకుని తిరిగి స్వస్థలాలకు చేరుకున్నారు.బుధవారం హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్టుకు యాత్రికుల చివరి బృందం చేరుకోవడంతో హజ్-2025 ముగిసింది.రాష్ట్రానికి చెందిన 1,618 మంది హజ్ యాత్రికులు సౌదీ అరేబియా లోని పవిత్ర మక్కా, మీనా, అరఫాత్, ముజ్ దలిఫా, మదీనా తదితర పవిత్ర ప్రాంతాల్లో తమ భక్తి పర్యటన పూర్తి చేశారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం హజ్ యాత్రకు సంబంధించి అక్కడికి వెళ్లే వారందరికీ ఎలాంటి లోటుపాట్లు లేకుండా పగడ్బందీగా , ప్రణాళికాబద్ధంగా సౌకర్యాల కల్పనకు పెద్ద పీట వేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా రాష్ట్రానికి యాత్రికుల పర్యటన, పర్యవేక్షణ కోసం ప్రభుత్వం నియమించిన రాష్ట్ర హజ్ ఇన్‌స్పెక్టర్ల సేవల పట్ల సంతృప్తి వ్యక్తం అయినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో ఏపీ హజ్ కమిటీ ద్వారా ప్రభుత్వం హైదరాబాద్, బెంగళూరు



ఎంబార్కేషన్ కేంద్రాల నుండి అక్కడి రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపీ హజ్ యాత్రికులకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగింది. హజ్ యాత్ర విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన రాష్ట్ర హజ్ కమిటీకి, సెంట్రల్ హజ్ కమిటీకి, సౌదీ అరేబియా ప్రభుత్వానికి, తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలకు మంత్రి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు.

**హజ్- 2026 కుదరఖాస్తు చేసుకోండి**
**- మైనారిటీ మంత్రి ఫరూక్**

హజ్ యాత్ర -2026 కు ఆసక్తి కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు. ఈ జూలై రెండవ వారంలో హజ్-2026 ప్రకటన వెలువడే అవకాశం ఉందన్నారు. హజ్ యాత్ర చేయాలనుకునే ఆసక్తిగల వ్యక్తులు కనీసం 2025 డిసెంబర్ 31 వరకు చెల్లుబాటు అయ్యే వారి పాస్‌పోర్ట్‌లను, మొదటి విడతగా రూ. 1.50 లక్షల మొత్తాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. హజ్-2026 కు ఆసక్తిగల యాత్రికులందరూ విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ను తమ మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికునికి కూటమి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఆసక్తిగల యాత్రికులు రాష్ట్రానికి కేటాయించిన పూర్తి కోటాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.

# విధ్వంసం నుంచి వికాసంవైపు..!

అప్పులు తెచ్చి సంక్షేమం చేస్తామనడం సరైన పరిపాలన కాదు," అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు.'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు.
ఈ సందర్భంగా మహిళల కోసం 'దీపం 2.0' పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన 'దీపం' పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు 'దీపం 2.0' ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

ఒండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం బెంగళూరు నుంచి కుప్పం చేరుకున్న సీఎంకు జిల్లా, కుప్పం నియోజకవర్గ నేతలు, కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి.రూ.47 కోట్లతో 30 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు పూర్తయ్యాయి. రూ. 42.5 కోట్ల వ్యయంతో 46 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, 65 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తి అయ్యాయి. అలాగే తాగునీటి సరఫరా నిమిత్తం రూ.8.97 కోట్లతో పనులు పూర్తి అవగా.. గోకులం షెడ్లు రూ.7.63, వీధిదీపాలు రూ.3.7 కోట్లు, రూ.1.64 కోట్లతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యింది.
1000 మంది మహిళా లబ్దిదారులకు కొత్తగా గ్యాస్ కనెక్షన్లను, 3041 మంది లబ్దిదారులకు కొత్తగా పెన్షన్లను ముఖ్యమంత్రి అందజేశారు. 7,488 ఎస్సీ ఎస్టీ గృహాలకు రూ.21.80 కోట్ల వ్యయంతో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానళ్లు ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. అలాగే కుప్పం నియోజకవర్గంలో చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను సీఎం ప్రారంభించారు. ఇంటింటి చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ ఆటోలను వినియోగిస్తున్న తొలి నియోజకవర్గంగా కుప్పం అవతరించనుంది. కామన్ ట్రీట్‌మెంట్ సెంటర్‌లో చెత్తను రీసైకిల్ చేయటం ద్వారా జీరో ల్యాండ్ ఫిల్ పాలసీ అమలు చేస్తున్న నియోజకవర్గంగా కుప్పం నిలువనుం దన్నారు. అలాగే పేటీఎం సంస్థ సీఎస్ఆర్ నిధులతో అడ్వాన్స్ లైఫ్ సపోర్టు అంబులెన్సులను సీఎం ప్రారంభించారు. 400 అంగన్‌వాడీ కేంద్రాల్లో కేర్ అండ్ గ్రో కార్యక్రమాన్ని కూడా మొదలుపెట్టారు. పీఎం కుసుమ్ పథకం కింద రూ.564 కోట్లతో వ్యవసాయ ఫీడర్లకు సౌర విద్యుత్ అందేలా కార్యాచరణ రూపొందించారు. దీని ద్వారా 32,106 వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ అందనుంది. కుప్పంలో టూరిజం అభివృద్ధికి తోడ్పడనున్న లీ కంఫర్ట్ 3 స్టార్ రిసార్ట్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. 1387 మంది దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. అలాగే 400 మంది డ్వాక్రా మహిళలకు ఈ -సైకిళ్లు సీఎం చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు ..!

**అమరావతి జులై 2( రిపబ్లిక్ న్యూస్) :**
చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విదేశాల్లో వైద్య విద్యను పూర్తిచేసిన విద్యార్థుల పట్ల దారుణంగా వ్యవహరిస్తోందని, వారిపై పోలీసులతో దాడులు చేయించడం దుర్మార్గమని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా ఆయన స్పందిస్తూ, ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ఇది దౌర్భాగ్యపు ప్రభుత్వం కాదా అని ప్రశ్నిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.

**పీఆర్ నంబర్ల జారీలో ఎందుకింత జాప్యం?**
విదేశాల్లో వైద్య విద్య పూర్తిచేసిన విద్యార్థులు, నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాల ప్రకారం ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ (ఎఫ్ఎంజీ) పరీక్షలో ఉత్తీర్ణులై, రాష్ట్రంలోనే ఇంటర్న్‌షిప్ కూడా పూర్తిచేశారని జగన్ గుర్తుచేశారు. అయినప్పటికీ, వారికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) నంబర్ ఇవ్వకుండా ప్రభుత్వం ఎందుకు వేధిస్తోందని నిలదీశారు. ఇది కేవలం ఒక లాంఛనమే అయినా, దాన్ని కూడా పూర్తిచేయకుండా వారిని ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ వివక్షకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించినందుకు విద్యార్థులపై దాడులు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

**ప్రైవేట్ కాలేజీల కోసమే కుట్ర అని ఆరోపణ**
గత ఏడాది కాలంగా ప్రభుత్వం ఈ విద్యార్థుల పట్ల వివక్ష చూపుతోందని జగన్ ఆరోపించారు. ఇంటర్న్‌షిప్ పేరుతో వారిచేత వెట్టిచాకిరి చేయించుకుంటూ, ప్రైవేటు మెడికల్ కాలేజీలకు లాభం చేకూర్చేందుకే ఉద్దేశపూర్వకంగా పీఆర్ నంబర్లు ఇవ్వడంలేదని విమర్శించారు. తల్లిదండ్రులు అప్పులు చేసి, ఆస్తులు అమ్మి పిల్లలను డాక్టర్లుగా చూడాలని విదేశాలకు పంపిస్తే, ప్రభుత్వం వారిని అంటరానివారిగా చూస్తూ కెరీర్‌ను నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది విద్యార్థులను నిరుత్సాహపరిచే కుట్రలో భాగమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

**మెడికల్ కాలేజీల అంశంపైనా విమర్శలు**
రాష్ట్ర విద్యార్థులు విదేశాలకు వెళ్లే అవసరం లేకుండా, తమ ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని జగన్ తెలిపారు. వాటి ద్వారా 2,550 సీట్లు అందుబాటులోకి తెచ్చే ప్రక్రియను ప్రారంభించి, ఐదు కాలేజీలను కూడా మొదలుపెట్టామని గుర్తుచేశారు. మిగిలిన కాలేజీలు పూర్తిచేసే దశలో ఉండగా, అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం వాటిని పూర్తిగా అడ్డుకుందని ఆరోపించారు. దేశ చరిత్రలోనే... కేంద్ర ప్రభుత్వం కేటాయించిన సీట్లను వద్దని చెప్పిన ఏకైక ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమని, పులివెందుల మెడికల్ కాలేజీకి కేటాయించిన సీట్లను కూడా వద్దంటూ ఎన్ఎంసీకి లేఖ రాశారని విమర్శించారు. అవినీతి, స్కామ్‌ల కోసం ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు.

**తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్**
కష్టపడి చదివి వచ్చిన విద్యార్థులను అడిగినందుకు పోలీస్ స్టేషన్లలో పెట్టించడం దారుణమని జగన్ అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ప్రభుత్వానికి ఇంత పగ ఎందుకని ప్రశ్నించారు. ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన వారికి వెంటనే రిలీవింగ్ ఆర్డర్లు ఇచ్చి, ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్లను తక్షణమే జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి..

**అమరావతి జులై 2( రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు) నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని



కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు.
రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.

# గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది

### ...జగన్ పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారు ...కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సపరిపాలన సాగిస్తుంది

### ...ఎన్నికల హామీలను 90 శాతం అమలు చేసాం... ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూల్ ప్రతినిధి జులై 2 (రిపబ్లిక్ న్యూస్)**
నగరంలోని 15వ వార్డు బుధవారపేటలో నిర్వహించిన సపరిపాలనలో తొలి అడుగు కార్యాక్రమంలో రాష్ట్ర మంత్రి టీజి భరత్ తో కలిసి అయన పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి, ఎంపీ తెలియజేసారు...అనంతరం ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గత వైసీపి ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్నారు...జగన్ అరాచక పాలనతో విసుగుచెందిన రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి 94 శాతం సీట్లతో అధికారం ఇచ్చారన్నారు..ఏడాది పాలనలోనే రెట్టింపు



సంక్షేమం, పథకాలతో పాలన సాగిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 90శాతం నేరవేర్చమన్న రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం



చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో 15 వ వార్డు కార్పొరేటర్ శివమ్మ, వార్డు ఇంచార్జి పాపన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రగూడూరు గ్రామంలో దళితుల స్మశాన వాటికను అమ్మిన వారిపై, కోన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### :-జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు

**పాములపాడు జూలై 2 రిపబ్లిక్ న్యూస్**:-దళితుల స్మశాన వాటికను ఆమ్మిన వారిపై కొన్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాములపాడు మండల తహాసిల్దార్- జి.సుభద్రమ్మ కి ఎర్రగూడూరు గ్రామ దళితులతో కలసి వినతిపత్రం సమర్పిస్తూ యల్. నాగరాజు మాట్లాడుతూ నంద్యాల జిల్లా, పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు గ్రామంలో నివసిస్తున్న దళిత సామాజిక వర్గాలకు చెందిన ఎస్సీ మాల, మాదిగ కులస్తులకు గ్రామం ఏర్పడి వంద సంవత్సరాల నుండి ఈరోజు వరకు 601/బి 602 సర్వే నంబర్లలో భూమిని దళితుల సాంప్రదాయాల ప్రకారం ఎవరైనా చనిపోతే శవాలను పూడ్చేవారన్నారు. ఇప్పుడు కొంతమంది వ్యక్తులు షేక్.చాంద్ బాషా. దేవరశెట్టి.వెంకటేశ్వర్లు, మంజుల.చిన్న నాగేష్. మంజుల.రాణెమ్మ, కటారి.భాగ్యమ్మ, కటారి.శ్రీనివాసులు. మంజుల.సాలమ్మ .ఇంకా కొంతమంది దళితుల స్మశాన వాటికలో ఇల్లు నిర్మిస్తూ దౌర్జన్యం చేస్తున్నారన్నారు. వీరికి కొంతమంది రాజకీయ నాయకులు అండదండలు ఉన్నవారు అమ్మకాలు చేస్తున్నారని వారిపై వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.గతంలో 403 సర్వే నంబర్లో అప్పటి ప్రభుత్వం అన్ని కులాల వారికి ఇంటి స్థలాలు మంజూరు చేసిందని ఆయన అన్నారు. ఆ 403 సర్వే నెంబర్లను అడ్డుపెట్టుకొని



దాన్ని ఆనుకుని ఉన్న స్మశానం ఉన్న సర్వే నంబర్ 603 లోకి దౌర్జన్యంగా వస్తున్నారని ఆయన అన్నారు. ముందు 403 సర్వే నెంబర్లు ఎంత స్థలం మిగిలిందో, ఎంత స్థలం నివాస గృహాలకు మంజూరు చేశారో తేల్చాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. గ్రామంలో కొంతమంది ఇష్టారాజ్యంగా స్మశానాలను కూడా కబ్జా చేయడానికి వెనకాడడవ్యక్తం ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించేంతవరకు వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. వెంటనే అధికారులు స్మశాన వాటికను కొలతలు వేసి, దళితుల స్మశాన వాటికను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో తెలియజేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీసు.పుల్లయ్య, తిరుపాటి. సుబ్బరాయుడు,గుండు.రాజన్న, సోగరాజు, పుల్లయ్య, గుండు. చిన్నయ్య,చిరుపాటి. పెద్ద వెంకటేశ్వర్లు, బొల్లవరపు.ఏసన్న, మేకల.విశ్వనాథ్, గుండు.స్వాములు, గుండు.అశోక్, బెల్లం.సుధాకర్, మేకల.నాగరాజు, గుండు.హనుమంతు, తిరుపాటి.శ్రీకాంత్, శెట్టి.సురేష్,తిరుపాటి.నవీన్. మదారపు.సురేష్,సోగరాజు సుందర్రాజు,పోసి.మాణిక్యమ్మ, గుండు.రాములమ్మ, చిరుపాటి.శాంతమ్మ, నాగమ్మ, పెంచికలపల్లి. రాములమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్ , వాట్సప్ సేవల పై అవగాహన...

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 2)**
అత్యవసర సమయాల్లో కాల్ చేసినా, మెసేజ్ చేసిన స్పందించేలా శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్.
మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల పై పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ ల అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్ధినిలకు , మహిళలకు వాటి సేవలను వివరిస్తున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ బుధవారం తెలిపారు. జిల్లాలోని పలు పాఠశాలలు , కళాశాలల్లో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్ లు, అంగన్వాడీ కేంద్రాలు ఇతర రద్దీ ప్రదేశాలలో, శక్తి యాప్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.
శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణ , భద్రత ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112 మరియు %వాూూ% బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మహిళలకు ఆపద



సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ పని చేస్తుందని ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవడంతో పాటు "శక్తి" వాట్సప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలన్నారు.
మహిళలు శక్తి వాట్సప్ నంబర్ కు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాయని చెప్పారు. 24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని





తెలిపారు.డయల్ – 112, 181, 1098, 1930 నెంబర్ల యొక్క ఉపయోగాలు, సోషల్ మీడియా ప్రభావం, చదువుకు ఉన్న ప్రాముఖ్యత, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ రూల్స్, బాల్యవివాహాలు, ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్

### ..ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో చేసిన మంచిని వివరించిన మంత్రి టి.జి భరత్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 2)**
తమ ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 15వ వార్డు బుధవారపేటలో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఏ ఏ పథకాలు అందుతున్నాయో వివరాలు అడిగారు. ఏడాది కాలంలో మీకు ఎమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగారు. అనంతరం మంత్రితో స్థానికులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు తమకు అందుతున్నాయని బదులిచ్చారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం పథకాలు తమకు వర్తించినట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వార్డులో పేరుకుపోయిన సమస్యలు కూడా పరిష్కారమయ్యాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, మంత్రి టి.జి భరత్‌కు వారు



ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. వార్డు మొత్తం తిరిగిన తర్వాత చిన్న చిన్న సమస్యలు తమ దృష్టికి తెచ్చారని.. వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాటిచ్చిన విధంగా అన్ని హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. త్వరలో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ ఇస్తున్నామని, తల్లికి వందనం, అన్నా క్యాంటీన్ల వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. సీఎం



చంద్రబాబు బ్రాండ్‌తో రాష్ట్రానికి పరిశ్రమలు భారీగా వస్తున్నాయన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. అనంతపురం నుండి కర్నూలు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎలా వ్యవహరించాలో తెలుసుకోవాలని వారికి హితవు పలికారు. లేదంటే ఇప్పుడిచ్చిన తీర్పు కూడా రాబోయే రోజుల్లో దక్కదన్నారు.

# ఎస్సీ కాలనీలో దుర్భర పరిస్థితి

### పంచాయతీరాజ్ శాఖ నిర్లక్ష్యం,వల్ల నీరు కలుషితం,

**పాణ్యం. జులై,01,ప్రతినిధి (ప్రజారిపబ్లిక్ న్యూస్)**, మండలం లోని తమ్మరాజు పల్లి గ్రామం .చిన్న చినుకు,వానలకే రోడ్డుపై పొంగిపొర్లుతున్న వర్షపు నీరు, పాదాచారులకు ఇబ్బంది కలిగించే దృశ్యాలు.ఇదొక్కటే కాదు మండలం మొత్తం ఇదే పరిస్థితి దీనికి కారణం డ్రైనేజీలు లేకపోవడం, సమస్య ఉన్న చోటు గ్రామ పంచాయతీ రాజ్ శాఖ అటువైపు తొంగి చూడని వైనం పంచాయతీరాజ్ శాఖ నిర్లక్ష్యం వల్లే,త్రాగు నీరు కలుషితమై గతంలో రోగాల బాట పట్టిన తమ్మరాజు పల్లె ఈ కలుషితమైన నీరు త్రాగడం వల్ల డయేరియా, దోమ కాటు వలన టైఫాయిడ్,మలేరియా,తదితరవిష జ్వరాలు ప్రభలే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది. ఎస్సీ కాలనీ లోతట్టు ప్రాంతంలో ఉన్నందువలన దుర్భర పరిస్థితి అనుభవిస్తున్న గ్రామ ప్రజలు. అధికారులు,అటువైపు కన్నెత్తి చూడటం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.



### కర్నూలు నగర శివారులోని

# సూదిరెడ్డి పల్లె లో దారుణ హత్య

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 2)**
నిన్న రాత్రి సూదిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కురువ శేషన్నాను అదే గ్రామానికి చెందిన వ్యక్తులు హత్య చేశారు వివాహేతర సంబంధమే హత్యకు కారణంఇంట్లో నిద్రిస్తున్న వ్యక్తి ఇంట్లో వెళ్లి మరి వేట కొడవళ్లు మరియు కత్తులతో దాడి చేసి హత్య చేశారు అతడు మృతి చెందిన కూడా వారి కసి తీరక కాలును నరికి ద్విచక్ర వాహనంపై సూది రెడ్డిపల్లి గ్రామంలో నరికిన కాలును ప్రదర్శిస్తూ వెల్లారుకర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన నేరస్తులు అదే గ్రామానికి చెందిన మహిళతో గత కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడన్న కారణంగా ఆ మహిళ తరపు బంధువులు ఈ హత్య చేశారు బాధితుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కర్నూలు తాలూకా పోలీసులు



# సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి,



**పాణ్యంప్రతినిధి జులై01,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**,మండల కేంద్రంలోనీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మండలం పరిధిలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు,యూనిట్ , క్లస్టర్ ఇంచార్జి లకు నిర్వహించిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై అవగాహన కార్యక్రమం చేపట్టారు అనంతరం పాణ్యం మండల కేంద్రం లోనీ చెంచు కాలని లో సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు కరపత్రాలను అందజేసి ఎమ్మెల్యే చరిత రెడ్డి వివరించారుఈ కార్యక్రమంలో పాణ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ అంగజాల గీత,మండల అధ్యక్షుడు జయరామి రెడ్డి,మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు,క్లస్టర్ ఇంచార్జి లు యూనిట్ ఇంచార్జి లు, మండల నాయకులు పాల్గొన్నారు

# ముగిసిన డీఎస్సీ పరీక్షలు ..



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 2)**
కర్నూలు జిల్లావ్యాప్తంగా 25 రోజుల పాటు జరిగిన డీఎస్సీ అర్హత పరీక్ష బుధవారంతో ముగిశాయని డీఈఓ శామ్యూల్ పాల్ తెలిపారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా 56115 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 51510 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని,4605 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. హైదరాబాదులో 10, కర్నూలులో 6,ఆదోని, ఎమ్మిగనూరులో ఒకటి చొప్పున పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహణ జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని తెలిపారు.

# దిక్కులేని అనాధ పిల్లలకు గుర్తించడంపై సమీక్ష కార్యక్రమం

**కర్నూలు ప్రతినిధి జులై 2 (రిపబ్లిక్ న్యూస్)**
జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి




బుధవారం కర్నూలు జిల్లా న్యాయ సేవాసదన్ నందు గవర్నమెంట్ లైన్ డిపార్ట్మెంట్ల లతో ఏర్పాటు చేసిన సాథి కమిటీ తో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న దిక్కులేని/అనాధ పిల్లలను గుర్తించడంపై సమీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాథి కమిటీ ఉమ్మడి జిల్లా ల వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించి 125 మంది ఆధార్ కార్డ్స్ లేని పిల్లలను గుర్తించడం జరిగిందని జడ్జి తెలిపారు. వీరందరికి త్వరలో ప్రత్యేక ఆధార్ సెంటర్ లని ఏర్పాటు చేసి లైన్ డిపార్ట్మెంట్ ల సహకారం తో ఆధార్ కార్డ్స్ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా అనాధ పిల్లలు కనిపించిన 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కర్నూలు ఐసిడిఎస్ డీ సి పి ఓ శారద, నంద్యాల ఐసీడీస్ సి డీ పి ఓ స్వప్న, కర్నూలు అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ రవిచంద్ర, ప్యారా లీగల్ వాలంటీర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో

## పాల్గొన్న దేవినేని ఉమామహేశ్వరరావు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 2 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక నేతలతో కలిసి పాల్గొన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాల ను ప్రజలకు వివరిస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు.నాలుగవ సారి ముఖ్యమంత్రిగా తొలి ఏడాది పూర్తి చేసుకున్న చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు వివరించేలా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం. చేసిన మేలు చేయ బోయే పనులు ప్రజలకు వివరించి వారి ప్రజా విశ్వాసం పొందేలా కార్యాచరణ. తెలుగుదేశం పార్టీ కుటుంబ సాధికార సారధుల నుండి పొలిట్ బ్యూరో సభ్యుల వరకు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని



విజయవంతం చేయాలిఐదేళ్ల వైసిపి విధ్వంసపాలన నుండి కూటమి ప్రభుత్వం వచ్చాక వికాసం వైపు నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగత ప్రభుత్వ హయాంలో మహిళలు ఎస్సీ, ఎస్టీలపై జరిగిన కృత్యాలు ప్రజలకు ఇంకా గుర్తే ఉన్నాయి.
పరామర్శల పేరుతో శవరాజకీయాలు చేస్తూ ఒక్క పరామర్శతో ముగ్గురు ప్రాణాలను పోవడానికి జగన్ కారణమయ్యాడు. సింగయ్య మరణం పై కనీస పశ్చాత్తాపం బాధ్యత లేకుండా అవినీతి పత్రిక



అడ్డుపెట్టుకుని ఇంకా విషం చిమ్ముతున్నారు. తొలి ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేసింది. వేదాద్రి ఎత్తిపోతల పథకం వద్దకు రైతులు, కూటమి నాయకులతో కలిసి పరిశీలించబోతున్నట్లు తెలిపారు.

# సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని

## ప్రారంభించిన ఎమ్ ఎల్ ఏ రాజగోపాల్



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 2 (రిపబ్లిక్ న్యూస్)**సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నుండి డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయనున్న సందర్భంగా జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామంలో వేంచేసి యున్న వాల్మీకోద్భవ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన %ఖణజజ% బ్యాంకు చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, నియోజకవర్గ పరిశీలకులు దొంతు చిన్న. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, తిరుమలగిరి దేవస్థాన మాజీ చైర్మన్ దర్శి విజయ నరసింహారావు, దేవస్థాన మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ పసుపులేటి శ్రీనివాసరావు, క్లస్టర్ అడుసుమల్లి ప్రభాకర్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండు కిషోర్, గుమ్మ మధు, గుమ్మ వెంకటేష్, యామర్తి బోస్ యాదవ్, ఇమ్మడి వెంకటేశ్వరరావు, గుడారు నాగర్జున, కరిసే సాలమన్ రాజు, కరిసే రవి, బొప్పాల మనోజ్, ఎనికె గోపి, ఆళ్లూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం అవగాహన సదస్సు

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 2 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలో యస్. వి.యస్ (కొత్త వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మండపం) జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు అధ్యక్షతన జరిగిన క్లస్టర్, యూనిట్, బూత్, కన్వీనర్, కో కన్వీనర్, గ్రామ పార్టీ అధ్యక్షులు వివిధ హొదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పై అవగాహన సదస్సు కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. అనంతరం 3వ వార్డులోని పుట్టబజార్ నందు ఇంటింటికి తిరుగుతూ ఏడాదిలో కూటమీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలని వివరించారు. ఈ సందర్భంగా వార్డులోని విద్యుత్తు లో



వోల్టేజ్ కారణంగా ఇబ్బంది పడుతున్నామని, కరెంటుపోలు ఏర్పాటు చేయాలని, ఇళ్ల పట్టాలను ఇవ్వాలని వారి సమస్యలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకి విన్నవించారు. ఈ సందర్భంగా వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కానూరి కిషోర్, ధూళిపాళ్ల లక్ష్మణరావు, నియోజకవర్గ బీసీ మహిళా అధ్యక్షురాలు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, కసుకుర్తి శ్రీనివాసరావు, కటికల అనిల్, సయ్యద్ అన్వర్, బొల్లేపల్లి భోజరాజు, షేక్ కాజా, మాజీ జెడ్పిటిసి అమ్మనబోయిన రాణి, అడుసుమల్లి ప్రభాకర్, మండల సమైక్య గద్దెరాజ్యలక్ష్మి, గుడిసె నాగేశ్వరరావు, కళ్యాణం సూర్యప్రకాష్, గంగదారి డేవిడ్ క్లస్టర్,యూనిట్,బూత్, కన్వీనర్, కో కన్వీనర్ వివిధ హొదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# కంచికచర్ల ఎన్టీఆర్ జూనియర్ కాలేజీ రోడ్డును సీసీ రోడ్డు వేయాలి- (ఎస్ఎఫ్ఐ)



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూలై 2 (రిపబ్లిక్ న్యూస్):**
ఎన్టీఆర్ జూనియర్ కాలేజీ రోడ్డును సీసీ రోడ్డు వేయాలని ధర్నా చేస్తున్నా విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకులు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ కంచికచర్ల మండలంలో కంచికచర్ల ఎన్టీఆర్ జూనియర్ కాలేజీ సమస్యలు పరిష్కరించాలని కాలేజ్ నిర్మించిన నాటి నుంచి సరైన రోడ్డు నిర్మాణం లేదు విద్యార్థులు బురదలో నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం స్పందించడం లేదు దీనిపై ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి ఏ ప్రభుత్వం వచ్చిన చర్ల ఎన్టీఆర్ జూనియర్ కళాశాల రోడ్డును మాత్రం పట్టించుకోవడంలేదు,అలాగే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని ఎన్టీఆర్ కాలేజీ రోడ్డును సీసీ రోడ్డు వేయాలని విద్యార్థులు సిసి రోడ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం 32 లక్షల రూపాయలు ఎస్టిమేషన్ వేసి ఇప్పుడు వరకు శంకుస్థాపన కూడా చేయలేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి కంచికచర్ల ఎన్టీఆర్ జూనియర్ కాలేజీ సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ షేక్ జాహిద, నాయకులు దీపికా, తులసి, వరలక్ష్మి,అంకిత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, జులై 2 (రిపబ్లిక్ న్యూస్)**
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు పాల్గొన్నారు. బుధవారం కంచికచర్లలో పార్టీ శ్రేణులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యం," అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్



పథకాలపై ప్రతి ఇంటికి వెళ్లి గడపగడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని చాటిచెప్పాలన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోనూ ప్రజలుమెచ్చిన పాలన అందించామని గణాంకాలతో అందించాలని వివరించారు. అత్యధిక కుటుంబాలకు మేలుచేకూర్చేలా తల్లికి వందనం కింద గతంలో ఒక్కరికే రూ.15 వేలు చెల్లిస్తే, ఇప్పుడు ఇద్దరికి మించి పిల్లలున్న వారందరికి రూ.30 నుంచి 60వేల వరకు తల్లి ఖాతాలో జమ చేసిన విషయానికి ప్రాధాన్యత వివరించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో చెత్తపన్ను రద్దు చేయడం, పేదల కోసం అన్నక్యాంటీన్లను ప్రారంభించడం, నెలవారీ పింఛన్‌ను రూ.నాలుగు వేలకు పెంచడం, ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టే జీవో 117 రద్దు, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, మెగా డీఎస్సీ, ఒంటరి మహిళలకు పింఛన్లు, డ్వాక్రా సంఘాల్లో రుణ వితరణలో ప్రాధాన్యత వంటి అంశాలతో పాటు ఉచితగ్యాస్ పథకమే కాకుండా కొద్దిరోజుల వ్యవధి లోనే అన్నదాత సుఖీభవ కింద రైతులకు అండగా నిలవడం, ఆగస్టు నుంచి మహిళలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించేందుకు అడుగులు వేస్తున్నామని దేవినేని ఉమా చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలు తెదేపా నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ను

## మర్యాద పూర్వకంగా కలసిన శానిటరీ ఇన్స్పెక్టర్

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి,**
**జులై 2 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పురపాలక సంఘంలో బుధవారం నాడు ఆత్మకూరు మున్సిపాలిటీ నుండి శానిటరీ ఇన్స్పెక్టర్ గా వచ్చిన కె.దుర్గాప్రసాద్ మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు ని మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దృష్టి సారించాలని ఆదేశించారు.



# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**మహానంది, జూలై 2, (రిపబ్లిక్ న్యూస్):**
తమ్మడపల్లె గ్రామానికి చెందిన కోల శేషాద్రి(19) విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, విద్యుత్ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కోలా శేషాద్రి తన బంధువుల ఇంటి వద్దకు వెళ్లాడు. అనంతరం వర్షం పడుతుండడంతో పక్కనే ఉన్న రేకుల షెడ్డు కిందికి వెళ్లి నిలబడ్డాడు. రేకుల షెడ్డు పైన ఉన్న విద్యుత్ తీగలు సరిగా లేకపోవడంతో షెడ్డు కు షార్ట్ సర్క్యూట్ అయింది. ఈ మేరకు పైపుకు విద్యుత్ సరఫరా కావడంతో శేషాద్రి సొమ్మసిల్లి పడిపోయాడు. బంధుమిత్రులు వెంటనే చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కోలుకోలేక మృతి చెందినట్లు పోలీసులు చెప్పారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు శ్యామల జనార్దన్ రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.



# ఎ.పి.మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జులై 9 న సమ్మెకు పిలుపు

## రి.నెం: హెచ్-92 - సిఐటియు అనుబంధం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 2 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మధ్యాహ్నం భోజనం వర్కర్ యూనియన్ మండల కమిటి ఆధ్వర్యంలో నందిగామ విద్యాశాఖ అధికారి పద్మా కి సమ్మె నోటీసు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జూలై 9వ తేదీన కేంద్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెలో మన మండలంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు కూడా పాల్గొంటారని తెలియజేయుట గురించి. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలని రద్దుచేసి కేంద్రప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ మార్చింది. లేబర్కోడ్స్ రద్దు చేయాలని, ప్రస్తుత ఉన్న చట్టాలన పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్స్ జూలై 9వ తేదీన దేశవ్యాప్త సమ్మె చేయాలని నిర్ణయించాయి.
మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్



మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ క్రింది పేర్కొన్న డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ 2025 జూలై 9 వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో మన మండలంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులందరూ పాల్గొంటారని తమకు తెలియజేస్తున్నాము.
డిమాండ్స్ :
1) 45వ కార్మిక సదస్సు నిర్ణయం ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించి, కనీసవేతనం రూ.26000/- ఇవ్వాలి.
2) కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చెయ్యాలి.
3) మెనూ చార్జీలు ఒక్కొక్క విద్యార్థికి కనీసం రూ. 20/-లు ఇవ్వాలి.
4) జాతీయ విద్యా విధానం-2020ని రద్దు చేయాలి.
5) మధ్యాహ్న భోజన పథకం కార్మికులను తొలగించకూడదు. తొలగించబడిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి. రాజకీయ వేధింపులు ఆపాలి.
6) ఆర్టీసి, విద్యుత్, జాతీయ బ్యాంకులు, రైల్వే వంటి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించరాదు.
7) ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. వంట చేసేటప్పుడు అగ్ని ప్రమాదానికి గురై మరణించిన వారికి నష్ట పరిహారం 20 లక్షల రూపాయలు చెల్లించాలి. స్కూల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటుచేయాలి.
8) మధ్యాహ్న భోజన పథకాన్ని కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలకు అప్పగించరాదు. పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి. కేంద్రీకృత వంటశాలలను నిషేదించాలి.
9) వంటకు సరిపడా గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి.
10) 12 నెలలకు వేతనాలు ఇవ్వాలి.
ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు అందూరి సుశీల, తాటి తులసమ్మ, దుర్గా పద్మ పాల్గొన్నారు.

# ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

## - వీలైనంత త్వరగా పర్యాటకులకు అందుబాటులోకి తేవాలి- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 2 (రిపబ్లిక్ న్యూస్)**
దేశ, విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్న కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా, భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించేలా చేపట్టిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పనులను త్వరితగతిన పూర్తిచేసి వీలైనంత త్వరగా పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.
బుధవారం కలెక్టర్ లక్ష్మీశ ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలో పర్యాటక, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పనులను పరిశీలించారు. కళాత్మక సౌందర్యం ఉట్టిపడేలా
మ్యూరల్ పెయింటింగ్స్ పనులు పూర్తయ్యాయని. లోపల భాగంలో కొన్ని పనులు మిగిలియున్నాయని అధికారులు




వివరించారు. ఫెన్సింగ్ వంటి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యమున్న జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నా మని, ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వా నికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మ విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయడం జరుగు తుందన్నారు. కొండపల్లి బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క ప్రాచుర్యాన్ని, బొమ్మలకు సంబంధించిన విశేషాలను పర్యాటకులకు కళ్లకు కట్టినట్లుగా తెలియజేసి ప్రత్యక్ష అనుభూతి పొందేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.

# బుద్ధుని "తల" నరికి కాళ్ల దగ్గర పెట్టారు

## వీరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

### - బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు డిమాండ్.-

**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జూలై-2**



బుద్ధునికొండలో విగ్రహాల ధ్వంసం.. ఇది నాలుగోసారి సిసి కెమెరాలు కూడా ధ్వంసం చేశారు. మదనపల్లి పోలీస్ డిపార్ట్మెంట్ వారు ఇకనైనా పటిష్టమైన చర్యలు ఈ సంఘటనపై తీసుకోవాలి.. సమాజ హితై బిలాషులందరూ స్పందించాలి. ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా,మదనపల్లె రూరల్ మండలం, అంకిశెట్టిపల్లి "బుద్ధునికొండ"పైనున్న తథాగతుడు గౌతమ బుద్ధుని విగ్రహం ధ్వంసం చేశారు. దిమ్మెపై నుండి విగ్రహాన్ని క్రిందకు తోసేసి, "తల"ను నరికి, కాళ్ళ దగ్గర ఉంచారు. గతంలో కూడా దుండగులు ఇక్కడ మూడు విగ్రహాలు, సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. గతంలో విగ్రహాల ధ్వంసంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోలేదు. అందుకే దుండగులు బరితెగించి మళ్ళీ నాలుగో విగ్రహం ధ్వంసం చేశారు. పోలీస్ ఉన్నతాధికారులు ఇప్పటికైనా బుద్ధుని విగ్రహాల ధ్వంసంపై తీవ్రంగా స్పందించాలని కోరుతున్నాము.

## రామసముద్రం ఇన్ఛార్జ్ ఎంపీడీవో గా బాధ్యతలు

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) జులై 02**



రామసముద్రం మండల ఇన్ఛార్జ్ ఎంపీడీవోగా గఫూర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతం ఆయన డిప్యూటీ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ అదనపు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన భాను ప్రసాద్ సాధారణ బదిలీల్లో భాగంగా కలకడకు బదిలీ అయ్యారు.ప్రభుత్వం ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే దిశగా సత్వరమే అందరికి అన్ని అందేలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

## ఘనంగా దుర్గ భవాని బోనాల పండుగ

### హాజరైన మాజీ మంత్రి సతీమణి , ఎల్ ఏం కొప్పుల చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ కొప్పుల స్నేహలత



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జులై 2 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఎర్రగుంట పల్లి గ్రామం లోని పరివార సమేత శ్రీ మహా దుర్గ భవాని ఆలయంలో ఆలయ ధర్మకర్త నూతి విజయ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమం అంగరంగ వైభోగంగా ఘనంగా జరిగింది. ఈ వేడుకలలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి, ఎల్ ఏం కొప్పుల చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ కొప్పుల స్నేహలత ఈశ్వర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్నేహ లత ఈశ్వర్ మాట్లాడుతూ అమ్మవారి బోనాల పండగ లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు.అమ్మవారి చల్లని చూపులు ధర్మపురి నియోజక వర్గ ప్రజలందరి పై ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# దార్శనిక ప్రణాళికలపై స్పష్టమైన అవగాహన ఉండాలి





- నియోజకవర్గ బలాలు, బలహీనతల విశ్లేషణ కీలకం
- వృద్ధికి అవకాశమున్న అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి
- స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు నిబద్ధతతో అడుగులేయాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 2 (రిపబ్లిక్ న్యూస్)** నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలోని ప్రతి అంశంపైనా స్పష్టమైన అవగాహన ఉండాలని, ఆయా నియోజక వర్గాల బలాలు, బలహీనతల విశ్లేషణ ద్వారా, వృద్ధికి అవకాశ మున్న అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ. నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, వారి బృంద సభ్యులకు సూచించారు. జిల్లా, నియోజకవర్గ దార్శనిక కార్యాచరణ ప్రణాళికలపై కలెక్టర్ లక్ష్మీశ. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంతో కలిసి బుధవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో ప్రత్యేక అధికారులు, ప్రణాళి కల రూపకల్పన బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలు దోహదం చేస్తాయని, ఆయా నియోజక వర్గాల గ్రాస్ కన్స్టిట్యుయెన్సీ డొమెస్టిక్ ప్రొడక్ట్ (జీసీడీపీ)తో పాటు నియోజకవర్గ స్థూల విలువ జోడింపు, తలసరి ఆదాయాలను పెంచేందుకు వీటిని సద్వినియోగం చేసుకోవా ల్సి ఉంటుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం తో పాటు ఆర్థిక వృద్ధిని వేగ వంతం చేయడం దార్శనిక ప్రణాళికల లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న రూ. 3.52 లక్షల జిల్లా తలసరి ఆదాయాన్ని 2047 నాటికి రూ. 55 లక్షలకు చేర్చాలనేది లక్ష్యమని. ఈ లక్ష్యాన్ని చేరు కోవాలంటే స్పష్టమైన ప్రణాళిక లతో పాటు వాటి అమలుకు ప్రతిఒక్కరూ సమష్టిగా కృషి చేయాల్సిన అవసరముంద న్నారు. ఉదాహరణకు పశు పోషణ రంగంలో అధిక వృద్ధికి అవకాశముందని. ఈ నేపథ్యం లో ఓ నియోజకవర్గంలో ప్రస్తుత పాల ఉత్పత్తి, పాల ఉత్పత్తిని పెంచడానికి ఉన్న అడ్డంకులు, వాటిని అధిగమించేందుకు అందుబాటులో ఉన్న పథకాలు, వాటిని సద్వినియోగం చేసు కోవడం ద్వారా జరిగే అదనపు సంపద సృష్టి. ఇలా ప్రతి అంశం పైనా స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో సేవా రంగంపై ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన అవసరముం దని. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో పశు పోషణ, ఉద్యాన, ఆక్వా కల్చర్, పరిశ్రమలు తదితరాలపై దృష్టి పెట్టాల్సిన అవసరముందని సూచించారు. బంగారు కుటుంబానికి పీ4తో ఉన్నత భవిష్యత్తును నిర్మిద్దాం: రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఎక్కడాలేని విధంగా వినూత్నం గా పీ4 విధానాన్ని అమలుచే స్తోందని. ఈ విధానాన్ని విజయ వంతంగా ముందుకు తీసుకెళ్లేం దుకు అధికారులు కృషిచేయా లని సూచించారు. దశల వారీగా అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయడం ద్వారా బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటపడేలా చేయొచ్చని, ఇందుకు మార్గదర్శులను ప్రోత్సహించాలని సూచించారు. కేవలం డబ్బే కాకుండా ఓ మంచి సూచన, చేయిపట్టి నడిపించే సేవా తత్పరత, సమాజం మనకెంతో ఇచ్చింది. మనమూ సమాజానికి తిరిగి ఎంతో కొంత చేయాలనే మంచి ఆలోచనలు. బంగారు కుటుంబాల అభివృద్ధికి ఉపయోగపడతా యని వివరించారు. తాజాగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు రోటరీ క్లబ్ సభ్యులు ముందుకొచ్చారని. ఇదే స్ఫూర్తితో మిగిలిన వారు ఓ మంచి చొరవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.సమావేశంలో సీపీవో వై.శ్రీలత, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి .

### పోస్టర్ ఆవిష్కరించిన ఎ.పి.ఎం.ఎస్.ఆర్.యు

### సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్

**కాకినాడ జిల్లా ప్రతినిధిజులై 2, (రిపబ్లిక్ న్యూస్)**



ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ వద్ద జూలై 9వ తేదీ జరగబోయే దేశవ్యాప్త సమ్మె పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఆ సందర్భంగా ఎ.పి.ఎం.ఎస్.ఆర్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటరావు, రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 11 కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9వ తేదీన జరుగుతుందని ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ ఉద్యోగులందరూ పాల్గొంటారని తెలియజేశారు. కార్మికులకు, ఉద్యోగులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులకు కనీస వేతనం 26,910 రూపాయలు ఇవ్వాలని, మందులు, వైద్య పరికరాలపై జిఎస్టిని పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలు, వైద్య కళాశాలలో సేల్స్ రిప్రజెంటేటివ్స్ కి ప్రవేశం లేదని నిలుపుదల చేయడం చాలా దారుణమని తక్షణమే ఆ నిబంధనను ఎత్తివేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జనరిక్ మెడిసిన్స్ వాడాలని డాక్టర్లు కూడా ఆ మెడిసినే రాయాలని ఆదేశాలకు ఇస్తున్నారని జనరిక్ వల్ల తక్కువ ధరకు వస్తుందని చెప్తూ క్వాలిటీ చెకింగ్ లు కూడా సక్రమంగా చేయట్లేదని దానికంటే బయట దొరికేటటువంటి మందులను తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించేది లేనిది ఎప్పటికప్పుడు చెకింగ్ చేస్తే ప్రజలకు మంచి మందులు అందుతాయని తద్వారా తమకు వచ్చే ఆరోగ్య సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సేల్స్ రిప్రజెంటేటివ్ ఉద్యోగులపై సేల్స్ పెంచాలనే పేరుతో యాజమాన్యాలు ఒత్తిడి తగ్గించాలని అన్నారు. ఈనెల తొమ్మిదో తేదీన జరిగాయి సమ్మెలో రిప్రజెంటివేటివ్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులు , ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జరిగే ఈ దేశవ్యాప్త సమ్మెను ప్రజలందరూ ఆదరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ , మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ నాయకులు అప్పలస్వామి, అప్పారావు, చరణ్, సన్షుద్దీన్, వెంకటేష్, అయ్యప్ప, శ్రీరామ్, వెంకట్రావు, దుర్గాప్రసాద్, రామ్మోహన్, నరేష్, దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే 80% హామీలను నేరవెర్చాం

### సుపరిపాలనలో తొలి అడుగు.:- మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్







**నంద్యాల.. జులై..02(రిపబ్లిక్ న్యూస్)** సీ.ఎం నారా చంద్రబాబునాయుడు మరియు విద్య మరియు ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల 24 వ వార్డు టిడిపి ఇంచార్జ్ సాయిరామ్ రాయల్ , జ్యోతి రాయల్, సాయిబాబా నగర్ నందు ఏర్పాటుచేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని మై టిడిపి యాప్ లో స్వయంగా వారి సమస్యలను నమోదు చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ తొలి అడుగులో భాగంగా వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు, పంటబీమా, ఉచిత బోర్‌వెల్లు పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, %్గాఒజ%ల్లో మెరుగైన సేవలు విద్యార్థులకు తల్లికి వందనం , స్కూళ్ల ఆధునికీకరణ, మహిళలకు డ్వాక్రా బలోపేతం, ఉచిత రేషన్, మహిళా భద్రత, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ అవకాశాలు, తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు.రానున్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు . సంవత్సరాల కాలంలో నంద్యాలలో నియోజకవర్గంలో రోడ్లు , కాలువలు , మంచినీటి వసతి లాంటి చాలా అభివృద్ధి కార్యక్రమాలను చేశామన్నారు . రానున్న నాలుగు సంవత్సరాల్లో భారీగా నిధులు తెచ్చే విధంగా ప్రణాళికా బద్ధంగా పని చేస్తున్నామన్నారు . ఇది మొదటి అడుగు మాత్రమేనని రాబోయే నాలుగేళ్లు అభివృద్ధి పథంలో తిరుగులేని ప్రయాణం చేస్తామని తెలిపారు . ప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యంగా ప్రతి ఇంటికీ అభివృద్ధే గమ్యంగా పని చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ శివశంకర్ యాదవ్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు , అజ్మీర్ , స్వామి నాయక్ , కృపాకర్ , మంజుల సుబ్బరాయుడు , శ్రీదేవి , నాగార్జున , తోట చిన్న సుబ్బయ్య , జయ ప్రకాష్ , బ్యాంకు తిమ్మయ్య , జనార్ధన్ గౌడ్ , సుంకన్న , లాయర్ బాబు , కోమలి మధు , నాగరత్నమ్మ , విజయ గౌరీ , భారతి , జ్యోష్న ,రవికుమార్, బూతు ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్, కరిష్మా భాను, కృష్ణవేణి, జయలక్ష్మి, అరుణ్ రషీద్, పాములేటి, రాధిక, పయలాల మధు, ఆటో మా భాష, ఉప్పరి పేట మా భాష, షేక్ కరీ మొగల్ కమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మాట్లాడే విధానం పద్ధతి తెలియదా

### బుద్ధి ఉన్నవారు మాజీ ముఖ్యమంత్రిని అలా మాట్లాడరు

### -ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యలపై నగర మేయర్ ఆగ్రహం




**అనంతపురం, కార్పొరేషన్, జూలై 02 ( రిపబ్లిక్ న్యూస్ ) :**మంగళవారం రోజున అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని నీకు బుద్ధి ఉందా అంటూ ఆయన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని బుద్ధి ఉన్న వారు ఎవరు మాజీ ముఖ్యమంత్రిని అలా మాట్లాడారని నగర మేయర్ మహమ్మద్ వసీం హితవు పలికారు. బుధవారం మేయర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓ మాజీ ముఖ్యమంత్రిని ఆ విధంగా మాట్లాడు తున్నాడంటే ముందు ఎమ్మెల్యేకి బుద్ధి ఉందా అని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో కేవలం సచివాలయాల ద్వారానే 1,20,000 మందిని సచివాలయం ఉద్యోగులుగా నియమిస్తే ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని అంటున్నారంటే అసలు ఎమ్మెల్యేకి బుద్ధి ఉందా అని సచివాలయం ఉద్యోగులు కూడా అనుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత నాలుగు రోజుల నుంచి ట్రాన్స్ ఫర్లు నిర్వహిస్తున్నారే , కనీసం అప్పుడైనా తెలుసుకోవాల్సింది ఎవరి హయాంలో సచివాలయ ఉద్యోగులను నియమించారన్నది తెలుసుకొని ఉంటే ఎవరికి బుద్ధి ఉందో తెలిసేదన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లపాటు ప్రతినెలా పింఛను క్రమం తప్పకుండా వాలంటీర్లను ఇళ్ల వద్దకు పంపి పింఛన్ అందజేసేవారని గుర్తు చేశారు. ఆయన ప్రవేశపెట్టిన విధానాన్ని మీరు కూడా కొనసాగిస్తూ సచివాలయ ఉద్యోగుల చేత ప్రతినెల పింఛను ఇస్తున్నారని అది కూడా ఏదో కొత్త కార్యక్రమం నిర్వహించినట్లు ప్రతినెల పింఛన్ ఇవ్వడానికి వెళ్లి జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరము దాటుతున్న ఇప్పటిదాకా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేక, విమర్శలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. నిజంగా ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశం ఉంటే ఎందుకు సూపర్ సిక్స్ పథకాల అమలు చేయలేదని , మీరే మీ ముఖ్యమంత్రిని ప్రశ్నించాలని హితవు పలికారు. మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని జగన్మోహన్ రెడ్డి రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని చేపడితే మీకు భయం వేసి ఆయన మీద ఎదురు దాడికి దిగుతున్నారన్నారు. ఇచ్చిన ప్రతి హామీకి క్యాలెండర్ ప్రకారం కుల, మత,పార్టీ తారతమ్యం లేకుండా నేరుగా ఖాతాల్లోకి జమ చేసే వారన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ తల్లికి వందనం అని చెప్పి ఇప్పటిదాకా చాలామందికి డబ్బులు పడకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉచిత బస్సు అమలు చేయడానికి సంవత్సరం అవుతున్న ఇంకా వాయిదాలతో కాలయాపన చేస్తున్నారే గాని ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడని మహిళలు ఎదురుచూస్తున్నారన్నారు. గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అంటున్నారే గాని ఎందుకు సమయానికి డబ్బులు వేయడం లేదని నిలదీశారు. ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో మంచి పరిపాలన అందిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే రెడ్ బుక్కు రాజ్యాంగం అంటూ కక్ష సాధింపు చర్యలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. అసలు ఆంధ్రప్రదేశ్ లో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నడుస్తోందా రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తుందా అన్న ప్రశ్న ప్రజల్లో ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతిరోజు ఏదో ఒక డైవర్షన్ రాజకీయం చేస్తూ కక్ష సాధింపు చర్యలతో పాలన చేస్తున్నారని విమర్శించారు.

# యాలాల మండలంలో పడకేసిన పారిశుధ్యం

**-అంటు వ్యాధులు వ్యాపించే ప్రమాదం**
**-చెత్తను ఎత్తివేయక చెత్తను కాల్చి వేస్తున్నారు**
**-పర్యవేక్షణ లేని అధికారులు**




**యాలాల జూలై 2 (రిపబ్లిక్ న్యూస్)** యాలాల మండల కేంద్రంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారం దర్శనమిస్తుంది. మండల కేంద్రంలో ఇలాంటి పరిస్థితి ఉంటే గ్రామాలలో పరిస్థితి ఎలా ఉంటుందని మండలానికి వచ్చి పోయే ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో గత నెలరోజులగా చెత్తాచెదారం తొలగించకుండా ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోయి ఉండడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం లో ఈ విధంగా చెత్త చెదారం తొలగించకపోవడంతో దోమలు ఈగలు పందులు ఎక్కువ గా అయ్యి ప్రజలకు అంటువ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉందని వాపోతున్నారు. కొన్నిచోట్ల చెత్తాచెదారం తొలగించకుండా చెత్తను తగలపెట్టడం జరుగుతోందని ఆరోపించారు. ఇలా తగలపెట్టడం వల్ల కొద్ది చెత్త రోడ్లపైకి వచ్చి కార్యాలయం చుట్టూ పేరుక పోతుంది. మండల కేంద్రంలో ఉన్న బ్యాంకుకు రెవెన్యూ కార్యాలయం ముందు కూడా చెత్తాచెదారం పేరుకపోయింది నిత్యం ప్రజలు వివిధ పనుల నిత్యం వచ్చినవారు చూసి మండల కేంద్రంలో ఇలాంటి పరిస్థితి నెలకువడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో కూడా ఇదే తీరు కనిపిస్తుందని వాపోతున్నారు ఇకనైనా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నారాయణ, చైతన్య స్కూల్ పాఠ్యపుస్తకాల దందా

దందా పై సమాచారం ఇచ్చిన స్టూడెంట్స్ నాయకులు

రాత్రికి రాత్రే పాఠ్యపుస్తకాల గదిలో బుక్స్ మాయం

ఉన్న కొద్ది పాటి నారాయణ స్కూల్ పుస్తకాలను తరలించిన అధికారులు.

నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మడం నేరం

నారాయణ స్కూల్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంఈఓ



చర్యలు తీసుకోవాలి- విద్యార్థి నాయకులు









పాఠ్యపుస్తకాల గదిని పరిశీలిస్తున్న ఎంఈఓ




**వికారాబాద్ జిల్లా జూలై 2 (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు పట్టణంలోని అన్ని ప్రైవేటు స్కూల్ తీరు ఒకలా ఉంటే, నారాయణస్కూల్, చైతన్య స్కూల్ తీరు మరోలా ఉంటుంది. ఈ రెండు స్కూలు వారి విద్య సంస్థల అండదండలు చూసుకొని నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల దందా జోరుగా కొనసాగిస్తున్నారు. అధిక డబ్బుల వసూలతో అటు పాఠ్యపుస్తకాలు ఇటు అడ్మిషన్లు భారీగా పెంచుతూ తల్లిదండ్రుల కు భారంగా ఈ రెండు స్కూలు మారాయి. తాండూరు పట్టణంలో ని శివాజీ చౌక్ ప్రాంతంలో గల నారాయణ స్కూల్ ఇష్ట రాజ్యాంగ పాఠ్య పుస్తకాలు అమ్ముతుంది. మంగళవారం రాత్రి బిసి జేఏసీ నాయకులు నారాయణ స్కూల్ పక్కన ఉన్న ప్రైవేటు భవనంలో నారాయణ స్కూల్ పుస్తకాలు అమ్ముతున్నారని రెడ్ అండ్ గా పట్టుకున్నారు. ఈ సమాచారాన్ని మండల విద్యాశాఖ అధికారి వెంకటయ్య గౌడ్ కు తెలియజేశారు. రాత్రి సమయం కావడంతో విద్యాధికారి అందుబాటులోకి రాలేకపోయారు. దీంతో నారాయణ స్కూల్ నిర్వాహకులు రాత్రికి రాత్రే ప్రైవేట్ భవనంలో ఉన్న పుస్తకాలను ఖాళీ చేశారు. ఉదయం తాండూరు ఎంఈఓ వెంకటయ్య గౌడ్ వచ్చి చూసేసరికి నామ మాత్రం పుస్తకాలను ఉంచారు. అయితే రాత్రి గదిలో ఉంచిన పుస్తకాలను జేఏసీ విద్యార్థి సంఘ నాయకులు వీడియో తీసి సంబంధిత అధికారులకు పంపారు. ఉదయం ఆ వీడియోలో ఉన్నట్లుగా ఆ గదిలో పుస్తకాలు లేవు ఇది గ్రహించిన ఎంఈఓ వెంకటయ్య గౌడ్ నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న కొద్దిపాటి పుస్తకాలను విద్య కార్యాలయం కు తరలించారు. ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రైవేటు బిల్డింగ్ లో నారాయణ స్కూల్, అలాగే చైతన్య స్కూల్ నిర్వాహకులు స్టోర్ ను ఏర్పాటు చేసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా పనిచేయాలన్నారు. పట్టణంలో 35 ప్రైవేటు పాఠశాల ఉండగా ఈ రెండు ప్రైవేటు విద్యాసంస్థలు నారాయణ , చైతన్య తమ ఇష్టా రీతిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉంటే మూసుకోవాలి తప్ప నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించకూడదన్నారు . ఇటీవలనే ప్రవేట్ స్కూల్ నిర్వాహకుల సమావేశంలో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నడపకూడదని పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు పాఠశాల లో అమ్మకూడదని హెచ్చరించినప్పటికీ వీరి ఇరువురి పాఠశాల తీరు మారడం లేదని వీరిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు విద్యార్థి చేసిన నాయకులు భాను సాయికుమార్, మాట్లాడుతూ ఇలాంటి విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఏబీవీపీ నాయకులు కూడా ఎంఈఓ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## అందోల్ నియోజకవర్గంలోని వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి -ఎస్ఐ శంకర్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై03రిపబ్లిక్ న్యూస్** అందోల్ నియోజకవర్గంలోని అల్లాదుర్గ్ మండలంలో వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శంకర్ సూచించారు. మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున, అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని చెప్పారు. పాడుబడ్డ ఇండ్లలో ఉండొద్దని, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు వంటి భద్రమైన చోట ఉండాలని కోరారు. అత్యవసరమైతే పోలీసులను సంప్రదించండని అన్నారు.

## సిర్గాపూర్ మండల కేంద్రంలో జరిగిన హత్య కేసులో ఎనిమిది మంది నిందితుల రిమాండ్ -సీఐ చంద్రశేఖర్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై03రిపబ్లిక్ న్యూస్** నారాయణ ఖేడ్ నియోజక వర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన హత్య కేసులో నేరస్తులైన 8 మందిని సీఐ చంద్రశేఖర్ రెడ్డి అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్ చేశారు. సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గతంలో భూతగాదాలున్నాయని.. మొత్తం ఎనిమిది మంది కలిసి కట్టెలు, గోడ్డళ్లతో జైపాల్ పై దాడి చేయగా అక్కడికక్కడే చనిపోయాడన్నారు. మంగళవారం వారిని అదుపులో తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ పంపించడం జరిగిందని సీఐ తెలిపారు

## సంగారెడ్డి జిల్లా లో ఈ నేల 16 నుండి 21వరకు దుర్గమ్మ జాతర బోనలు జాతర ఊరేగింపు నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై02రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి పట్టణంలో అతి పురాతనమైన మహా శక్తివంతమైన దుర్గమ్మ జాతర ఏర్పాట్లకై జగ్గారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లకు ప్రారంభం అయినయి అందులోని భాగంగా జాతర ఏర్పాట్లు పరిశీలనకై నిర్మల జగ్గారెడ్డి గుడి యొక్క ఆలయ కమిటితో మాట్లాడడం జరిగింది ఈ నెల 16 వ తారీకు నుంచి 21 వ తారీకు వరకు దుర్గమ్మ తల్లి జాతర మరియు బోనాలు కలవని ఇట్టి కార్యక్రమంలో తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గుడి ఆలయ పూజారి నాగరాజు మరియు తోపాజీ అనంతకృష్ణ ( టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) అలాగే కిరణ్ గౌడ్, కూన సంతు, శ్రీకాంత్ గౌడ్, మహేష్, గంగెడి శ్రీహరి పవన్, సందీప్, యాదగిరి తో పాటు గుడి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై కంట్రోల్ రూమ్ కు 56 ఫిర్యాదులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై03రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోకలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసినసిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు 56 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ ప్రావీణ్య బుధవారం తెలిపారు. ఒకటవ తేదీన 26, రెండవ తేదీన 30 ఫోన్స్ కాల్స్ వచ్చినట్లు చెప్పారు. క్షతగాత్రుల వివరాలను సంబంధితులకు అందించామని చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులకు తక్షణ సమాచారం కోసం 08455-276155 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## నారాయణఖేడ్: గిరిజనుల హక్కుల కోసం లంబాడ హక్కుల పోరాట సమితి కృషి : ప్రకాశ్ రాథోడ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై03రిపబ్లిక్ న్యూస్** లంబాడ హక్కుల కోసం లంబాడ హక్కుల పోరాట సమితి కృషి చేస్తుందని ఎలెచ్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాశ్ రాథోడ్ తెలిపారు. లంబాడ హక్కుల పోరాట సమితి 29వ వార్షికోత్సవం నారాయణఖేడ్ పట్టణంలో సేవాలాల్ చౌక్ లో మంగళవారం నిర్వహించారు. గిరిజనుల హక్కుల కోసం ఎలెచ్పీఎస్ 29 ఏళ్లుగా పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాగర్ శెట్కార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంలో తమ కుటుంబ సభ్యులను తమకు అప్పగించాలని బాధితుల డిమాండ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై03రిపబ్లిక్ న్యూస్** పటాన్ చెఱువు నియోజకవర్గం గాజుల మైలారంలో సిగాచి జరిగిన అగ్ని ప్రమాదం జరిగి మూడు రోజులు కావస్తున్నా తమ కుటుంబ సభ్యుల ఆచూకీ ఇప్పటి వరకు అధికారులు చెప్పకుండా అటు వైపు కూడా రానివ్వడం లేదని బాధితులు ఆందోళనకు దిగారు. తమ కుటుంబ సభ్యులను తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులు, అధికారులు వస్తున్నారు.. పోతున్నారన్నారు. అధికారులు మూడు రోజుల నుంచి వెతుకుతున్నా కంపెనీలో ఇరుక్కుపోయిన తమ కుటుంబ సభ్యులను వెతకలేని దుస్థితి ఉందన్నారు.

## దుర్గామాత ఆలయం లో ఆషాఢ మాసం బోనాల కార్యక్రమం

**-పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జులై 2 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలోని శ్రీ పరివార సమేత దుర్గామాత ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు ఆలయ కమిటీ చైర్మన్ నూతి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు ఘన స్వాగతం పలికారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎంపీ ఆకాంక్షించారు. కొత్తపల్లి శీత్ల భవాని ఆలయానికి, ఎర్రగుంటపల్లి దుర్గా మాత ఆలయానికి సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ వారు ఎంపీకి వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాడే సూర్యనారాయణ, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, పాలకుర్తి రాజేశం గౌడ్, దేవి రాజలింగయ్య, పొన్నవేని స్వామి, దేవి కిషోర్, పాలకుర్తి సాయి వినీత్, బొంగాని సత్యనారాయణ, కంసాని ఎల్లయ్య, ఎండి అస్సు,పొన్నం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
గురువారం 3 జులై 2025

## రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్ సహకారంతో

# చిన్నారి వైష్ణవి కి వీల్ చైర్ అందజేసిన మంత్రి ఫరూక్, మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి.





**నంద్యాల.. జులై..02(రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లాలోనే భారీ స్థాయిలో ఏర్పాటు చేసిన కాత్యాయని మెడికల్ స్టోర్ ప్రారంభం సందర్భంగా నంద్యాల రెడ్ క్రాస్ వైస్ చైర్మన్/కాత్యాయని మెడికల్ అధినేత మారుతి కుమార్ విరాళంగా అందజేసిన 15 వేల



రూపాయలు విలువైన వీల్ చైర్ ను పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన చిన్నారి వైష్ణవికి గౌరవ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఫరూక్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్యాంసుందర్ ,రెడ్ క్రాస్ కోశాధికారి నాగేశ్వరరావు, రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ బాషా, రెడ్ క్రాస్ పాటర్న్ సభ్యుడు సుధా మోహన్ రెడ్డి మహానంది మండల రెడ్






క్రాస్ చైర్మన్ అమర్నాథ్ సురేంద్ర శర్మ తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం రోజున సేవా కార్యక్రమం నిర్వహించిన రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్ ని అందరూ అభినందించారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు

**బండి ఆత్మకూరు జులై 2 (రిపబ్లిక్ న్యూస్):-** ఎమ్మార్పీఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సమీక్ష సమావేశం బండి ఆత్మకూరు మండలంలో జరిగింది ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎక్కడైతే మన ఆత్మగౌరవ పథకం ఎగరవేయడానికి దిమ్మెలు ఇంకా నిర్మాణం కాలేదో ఈరోజు నుంచి నాలుగు రోజులు ప్రతి గ్రామానికి వెళ్లి ఈ యొక్క కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలియజేశారు. అయితే ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు ముమ్మడి కృష్ణరెడ్డి, బీజేపీ నాయకులు బిజ్జం వెంకటసుబ్బారెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. బడుగు వర్గాల కోసం పుట్టిన పార్టీ ఎమ్మార్పీఎస్ అని ఆ పార్టీకి అండగా ఉంటామన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ మాదిగల ఆత్మగౌరవం కోసం పోరాడి సాధించిన విజయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో



టీడీపీ నాయకులు కృష్ణ రెడ్డి

ఎంఎస్పి జాతీయ నాయకులు చిలుక రాబిన్ సన్ మాదిగ, జిల్లా అధ్యక్షులు కత్తి ఓబులేష్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి భాషాపోగుల దరగయ్య మాదిగ, ఉపాధ్యక్షులు వాదం నాగశేషులు మాదిగ, ప్రధాన కార్యదర్శి పూల వెంకటసుబ్బయ్య మాదిగ, మదనపల్లి. బుజ్జి మాదిగ, జిల్లా



ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నాగరాజు

ప్రచార కార్యదర్శి కాటేపోగు నాగయ్య మాదిగ, జిల్లా నాయకులు శేషం దేవసహాయం మాదిగ, నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి బి చిన్న వెంకటరమణ, మాదిగ, నియోజక వర్గ కార్యదర్శి .రామారావు, మాదిగ, మండలాధ్యక్షులు, .పుల్లయ్య, నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రౌడీ రాజకీయాలు చేస్తే సహించం.

**- గత ఇదేళ్ళు ప్రజలకు ఏమి అభివృద్ధి చేశామో చెప్పుకోలేని దుస్థితి లో వైసీపీ నేతలు ఉన్నారు.**

**- వైసీపీ నాయకులు మళ్ళీ పాదయాత్ర పేరుతో తిరిగితే ప్రజలే చెప్పులు వేస్తారు.**

**- సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నారు. - దామగటల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఘన స్వాగతం**

**నందికొట్కూరు.. జులై..02(రిపబ్లిక్ న్యూస్)**
గత ఇదేళ్ళ పాలనలో ప్రజలకు ఏమి అభివృద్ధి చేశామో చెప్పుకోలేని దుస్థితిలో వైసీపీ నాయకులు ఉన్నారని, వై ఎస్ జగన్ రౌడీ రాజకీయాలు మా ప్రభుత్వంలో చెల్లవని, వైసీపీ నాయకుల చెత్త రాజకీయాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం దామగట్లగ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ రౌడీ రాజకీయాలు చేస్తే సహించమని, ప్రజల్లోకి వెళ్లి గత ఐదేళ్లలో ఏంచేశారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు చెత్త రాజకీయాలు చేయాలని వస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. సీఎం చంద్రబాబు పాలనకు రాష్ట్ర ప్రజలందరి మద్దతు ఉందని, అందుకు ఉదాహరణ గత ఎన్నికల్లో వైసీపీకి మెజారిటీ ఇచ్చిన దామగట్ల అంటూ ఆ గ్రామ



ప్రజలు, మహిళలచే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జై టీడీపీ, జై చంద్రబాబు, జై లోకేష్ అని నినాదాలు చేయించారు. మొదటి సంవత్సరం ఉమ్మడి పాలనలో ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించాం, పెన్షన్ పెంచి ప్రతి నెల 1వ తేదిననే ఇంటికి వచ్చి పంపిణి చేస్తున్నాం, తల్లికి వందనంతో ఇంట్లో చదువుకుంటున్న అర్హులైన వారికి డబ్బులు తల్లుల అకౌంట్ కే జమ చేస్తున్నాం, శాంతి భద్రతల్లో రాజీలేదని, అభివృద్ధి, సంక్షేమ దిశగా మా, మన అందరికి ఉమ్మడి ప్రభుత్వం ముందుకు వెళ్ళుతుందని, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకే సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఇంటింటికి



వచ్చామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్. కాకరవాడ చిన్న వెంకటస్వామి, దక్షిణ మధ్య రైల్వే జోనల్ బోర్డు మెంబర్ నాగేశ్వరావు, పోతుల రఘురామిరెడ్డి, కౌన్సిలర్ చాంద్ భాషా, మురళీరెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, మొల్ల ఉసెన్ మియ్య, శైలజ, యరవల్ల శేషన్న, మనయ్య, నర్ర ఉషనయ్య తదితర దామగట్ల ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి గ్రామంలో ఘన స్వాగతం పలికారు.

## 38 వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వారి

# అక్షరమే అండగా పరిస్కారమే అజెండాగా కార్యక్రమం

**ముఖ్యఅతిధిగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల.. జులై..02(రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల టౌన్ స్థానిక 38 వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు వార్డు నాయకులు తాటికొండ బుగ్గరాముడు ఆద్వర్యంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వారి అక్షరమే అండగా పరిస్కారమే అజెండాగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వార్డు నందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే చేసిన అభివృద్ధి గురించి వివరించారు వార్డు నందు దాదాపుగా 3 కోట్ల రూపాయలతో రోడ్లు, కాలువలు పూర్తి చూపించాం అని అన్నారు. ఆంతేకాక స్మశాన వాటికకు 9 లక్షలు నందమూరి నగర్ మెయిన్ రోడ్డుకు దాదాపుగా 1



కోటి రూపాయలు ఇటీవల కాలంలో ఏర్పాటు చేపించడం జరిగింది అని ఆయన అన్నారు. అంతే కాకుండా వార్డు నందు గల నిరుపయోగంగా ఉన్న మున్సిపల్ పార్క్ కూడా ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తాం అని ఆయన అన్నారు. అలాగే వార్డు నందు ఉన్న ప్రజల దగ్గర నుండి నేరుగా వినతి పత్రాలు స్వీకరించి సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, అసిస్టెంట్ కమిషనర్



వెంకట దాసు, 38 వార్డు టిడిపి నాయకులు దేరెడ్డి శివ నాగిరెడ్డి, మరాఠీ సూరి, 37 వార్డు టిడిపి ఇంచార్జ్ మామిడి నాగరాజు కుమార్ , మామిడి ఉషారాణి , పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, పట్టణ మహిళ అధ్యక్షురాలు విజయ గౌరి యాదవ్, మహేష్ బాబు, హిమమ్ హుస్సేన్, చిన్న రాముడు, హుజర్ బాష, శివ, షేక్ షరీఫ్, మోజేష్, షేక్షావలి తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గాజులపల్లిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**మహానంది, జూలై 2, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని 222 బూత్ పరిధిలో స్థానిక టిడిపి నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని అట్టహాసంగా బుధవారం ప్రారంభించారు. ఇంటింటికి కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భవిష్యత్తులో ప్రజా సంక్షేమ పాలన ఎలా ఉంటుందో వివరించారు. పలువురు ప్రజలు ప్రభుత్వం నుండి పథకాలు అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు, కే ఎస్ ఎస్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో 28 , 30 , 33 వార్డులలో సుపరిపాలనలో తొలి అడుగు...

**కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**





**నంద్యాల..జులై..02 (రిపబ్లిక్ న్యూస్)** నంద్యాలలో 28 , 30 , 33 వార్డులలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని 28 వార్డు టిడిపి ఇంచార్జ్ మాజీ కౌన్సిలర్ కృపాకర్ , 30 వార్డు టిడిపి ఇంచార్జ్ మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి , 33 వార్డు టిడిపి ఇంచార్జ్ జోసఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ వారే స్వయంగా మై టిడిపి యాప్ నందు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు , మంత్రి ఎన్ఎండి ఫరూక్ సారధ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నూనెపల్లె హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు వినతిపత్రం ఇచ్చినా వైకుంఠ దామం కమిటీ సభ్యులు





**నంద్యాల.. జులై..02 (రిపబ్లిక్ న్యూస్)**నంద్యాల నూనెపల్లె లో ఉన్న హిందూ స్మశాన వాటికలో రోడ్లు , కాలువలు , కల్వర్టు , బాత్రూంలు , లెట్రిన్లు , డ్రెస్సింగ్ రూమ్స్ తదితరవి ఏర్పాటుచేసి నూనెపల్లె హిందూ స్మశాన వాటికన అభివృద్ధి చేయాలని నూనెపల్లె వైకుంఠ దామం కమిటీ అధ్యక్షులు తోట పార్ధసారథి , సెక్రటరీ బాలకొండ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది . స్పందించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట వెంకటసుబ్బయ్య , కంబకపోయినా శ్రీనివాసులు , గుద్దేటి వెంకటేశ్వర్లు , జయప్రకాష్ , ఉసకాని వెంకటేశ్వర్లు , బ్యాంకు తిమ్మయ్య , పత్తి మహేష్ , జే నడిపి తిమ్మయ్య , ఫైర్ బాలు , విట్ట నారాయణ గౌడ్ , చెరుకు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్ర డ్యామ్ నుంచి నాలుగు గేట్లు ఎత్తివేత

**మంత్రాలయం జూలై 3(రిపబ్లిక్ న్యూస్):-**
తుంగభద్ర డ్యాం. 02 07 2025 బుధవారం నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నట్లు డ్యామ్ అధికారులు తెలిపారు. రెండు అడుగులు ఎత్తుకు నాలుగు గేట్లు ఎత్తి దిగువకు 10400 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు తుంగభద్ర డ్యామ్ అధికారులు సమాచారం ఇచ్చారు నది తీర ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుంగభద్ర డ్యాం అధికారులు ఆదేశాలు జారీ చేశారు.



## యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ పై అవగాహన కార్యక్రమం..




**బనగానపల్లె... జులై..02 (రిపబ్లిక్ న్యూస్)**స్థానిక బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. లలితా ఆధ్వర్యములో విద్యార్థుల కోసం యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్" అనే అంశంపై ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . డా ఎస్ లలిత మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలపై అవగాహన మరియు స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నూతన ఆలోచనలు ఎలా అభివృద్ధి చేయాలో, అవి పారిశ్రామికంగా ఎలా ఉపయోగపడతాయో, అలాగే ఒక స్టార్టప్‌ను ఎలా ప్రారంభించాలో పలు ముఖ్యమైన అంశాలపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు పరిశోధన, ఆవిష్కరణ, మరియు ఎంట్రప్రెన్యూర్షిప్ అనే మూడు ముఖ్యమైన మార్గాల్లో మంచి మార్గదర్శకతను అందించింది. కళాశాల యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ సమన్వయకర్తలు డా.ఎస్. మహమ్మద్ గౌస్, ఉమామహేశ్వర రెడ్డి ,అధ్యాపకులు డా. సూర్యనారాయణ రెడ్డి,డా. సుధాకర్ రెడ్డి,కౌసల్యదేవి, డా. బడే సాహెబ్,నీతమ్మ, డా. రామకృష్ణ,డా. నాగరాజా రెడ్డి, శ్రీ రామన్న,వరలక్ష్మి,రవి కుమార్,చంద్రకళ, ఆంజనేయులు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com